http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 4 జూన్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# ఒక్క ఛాన్స్?



- ఆశావహులంతా? ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో నేతలు
- ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ
- నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం
- అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట
- ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో వెళ్ళి కలుస్తున్నారు.

హైదరాబాద్

త్వరలోనే కేబినెట్ విస్తరణ జరగబోతున్నందున? ఆశావహులంతా? ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు గనుక కేబినెట్ బెర్త్ దక్కుంటే? ఇక ఈ టర్మ్‌లో ఛాన్స్ ఉండబోదని, ఆ తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో? ఉండేదెవరో ఊడేదెవరూ అనుకుంటూ? గాడ్ ఫాదర్స్‌ని ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఇక మనసులో పెట్టుకుంటే కుదరదు. ఎక్కడో ఒకచోట పెద్దలకు చెప్పుకుని మంత్రి పదవి కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలని ఎక్కువ మంది డిసైడయ్యారట. మరోవైపు ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ అవుతున్నారు. నేతలతో ముఖాముఖి చర్చలు జరపడంతో? నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం. అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట. ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో?వెళ్ళి కలుస్తున్నారు. కొందరు నేతలు డిసిసి అధ్యక్ష పదవులు అడిగితే? మరికొందరు మంత్రి పదవుల్ని కోరుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారంనాడు ఇన్చార్జ్‌ని కలిశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశా, కాంగ్రెస్ పార్టీకి లాయల్‌గా ఉంటున్నా? కాబట్టి నాకు మంత్రి పదవి ఇవ్వండి? పార్టీకి అక్కరకు వస్తానని మనసులో మాట చెప్పేశారట. ఈ క్రమంలోనే? మరో ఎమ్మెల్సీ? విజయశాంతి కూడా మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. 15 నిమిషాలు ఇద్దరూ భేటీ అయ్యారు. బీసీ,.. మహిళా కోటాలో తన పేరును మంత్రి పదవికి సిఫార్సు చేయాలని మీనాక్షిని విజయశాంతి కోరినట్టు తెలిసింది. వారం క్రితం.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలంతా ఇన్చార్జ్‌ని కలిశారు. తమ జనాభా లెక్క ప్రకారం? ఇప్పుడు ఖాళీ ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఒకటి మాదిగలకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో మీనాక్షికి లెటర్ ఇవ్వడంతోపాటు ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీ వెళ్ళి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేని కలిశారు. ఇలా? వీళ్లందరిదీ ఒకటే ఆలోచనగా చెప్పుకుంటున్నారు. అధిష్టానం ఎలాగూ కేబినెట్ విస్తరణకు కసరత్తు చేస్తోంది. వస్తే వచ్చింది? పోతే పోయింది? మనం కూడా ఓ ట్రయల్ వేస్తే? తప్పు లేదుకదాఅన్నదే ఎక్కువ మంది - మిగతా 3లో

# అత్యంత పారదర్శకంగా 'భూభారతి'

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది
- కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నాం
- మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తాం




ఖమ్మం

రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి - మిగతా 3లో

# జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం.. ఆరేళ్లలో తొలిసారి!

- భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటే
- కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం




## గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్

- కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వమే కారణం
- డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే



# బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం

- ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నాం
- ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశాం
- ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తాం
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై - మిగతా 3లో






## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ

- కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ లొంగిపోయారు

# తెలంగాణలో పెరుగుతున్న కోవిడ్ కేసులు

- రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూంతో పాటు జిల్లాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు
- సాధారణంగా కొన్ని జాగ్రత్తలు ప్రజలు పాటించాల్సిందే
- వృద్ధులు, కోమోర్బిడిటీస్ ఉన్నవాళ్లు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది



హైదరాబాద్

తెలంగాణలో ప్రస్తుతం నాలుగు యాక్టివ్ కోవిడ్ కేసులు నమోదవ్వగా.. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూంతో పాటు జిల్లాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసింది. తెలంగాణలో కోవిడ్ నియంత్రణలో ఉందని కోవిడ్ పాండమిక్ స్టేజ్ నుంచి ఎండమిక్ స్టేజ్‌కి వచ్చిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) కోవిడ్ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ కాదని ప్రకటించింది. ఇప్పుడు వైరస్ ఎక్కడైనా - మిగతా 3లో

# అభిజీత్ ముహూర్తంలో రామ దర్బార్ పవిత్రీకరణ

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు ఆలయంలో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది. 2024 జనవరి 22న గర్భ గుడిలో బాల రామయ్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇప్పుడు రెండవ ప్రాణ ప్రతిష్ఠ వేడుక ఈ రోజు నుంచి ప్రారంభమైంది, ఇది జూన్ 5న రామ్ దర్బార్ లోని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠతో పూర్తవుతుంది. గంగా దసరా కూడా జూన్ 5న జరుపుకోనున్నారు. అయితే రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ ఆలయంలో జరుగుతుంది. ఈ సమయంలో భక్తులు రామ దర్బార్ ను దర్శనం చేసుకోలేరు.రామ దర్బార్ ను చూసేందుకు ప్రణాళిక వేసుకుంటున్న భక్తులు ఈ నెల 5న భక్తులు అయోధ్యకు రావద్దని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే వాతావరణం దృష్ట్యా రామ దర్బార్ ప్రతిష్ట సమయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం లేదని ఈ కార్యక్రమం కోసం ఎవరినీ ఆహ్వానించలేదని చెప్పారు. ఆయన సోషల్ మీడియా ద్వారా భక్తులను కోరారు.

అయితే.. భక్తులు యధావిధిగా బాల రామయ్యను దర్శనం చేసుకోవచ్చని ఆయన అన్నారు. అంతేకాని ప్రత్యేక ప్రణాళికతో మాత్రం భక్తులు అయోధ్యకు రావద్దని అభ్యర్థించారు. రామమందిరం మొదటి అంతస్తులో రామ దర్బార్‌తో పాటు.. ఆలయ ప్రాంగణంలో మిగిలిన 6 దేవాలయాలను కూడా ప్రతిష్టించనున్నారు. ఇవి గణేశుడు, శివుడు, భగవతి, హనుమంతుడు, సూర్యుడు, అన్నపూర్ణ దేవి సహా శ్రీ విష్ణువు అవతారంలోని మిగిలిన విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. వీటికి సంబంధించిన ఆచారాలు ఈరోజు (జూన్ 3వ తేదీ మంగళవారం) నుంచి ప్రారంభమయ్యాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.జూన్ 5న



ఉదయం 6:30 గంటలకు రామ దర్బార్ ప్రతిష్ట కార్యక్రమానికి కర్మ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ ఉదయం 11:30 గంటలకు అభిజిత్ ముహూర్తంలో జరుగుతుంది. ఈ కార్యక్రమం జరిగే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారు. మధ్యాహ్నం 1 గంట వరకు రామ దర్బార్ కు సంబంధించిన కార్యక్రమాలు జరగనున్నవి. సోమవారం ఉదయం జూన్ 2వ సరయు ఒడ్డున మాతృ శక్తి ద్వారా భక్తితో గొప్ప కలశ యాత్ర జరిగింది. ఈసారి ప్రాణ ప్రతిష్ఠ ముహూర్తాన్ని అయోధ్య పండితులు నిర్ణయించారు. =

# గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్

**బ్రెజీలియా :** బ్రిక్స్ దేశాల మధ్య సైబర్ భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. స్టార్టప్ అభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్స్, డేటా ప్రొటెక్షన్ చట్టం, డిజిటల్ స్కిల్స్ తదితర కార్యక్రమాలు భారత్‌ను గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా నిలబెడుతున్నాయన్నారు. డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వమే కారణమని స్పష్టం చేశారు. బ్రెజిల్ రాజధాని బ్రెజీలియాలో నిర్వహించిన 11వ బ్రిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రుల సమావేశంలో భారత తరఫున ప్రతినిధిగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ)లో ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న డిజిటల్ మార్పు జరుగుతోందని కేంద్రమంత్రి వివరించారు. డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే కాదని, అది ప్రపంచ అవసరమని పెమ్మసాని స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఆధార్, యూపీఐ సహా తదితర అంశాల్లో భారత్ ఏ విధంగా డిజిటల్ చైతన్యం సాధించిందనేది ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఆధార్ ద్వారా 95 కోట్ల మందికి పైగా ప్రజలకు భరోసా కలిగించే డిజిటల్ ఐడెంటిటీ లభించిందన్నారు. దీని వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ సేవలకు మరింత సౌలభ్యమైందని చెప్పారు. యూపీఐ ద్వారా జరిగే డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచ డిజిటల్ లావాదేవీల్లో 46 శాతం వాటా భారత్‌దేనని గుర్తు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఒక స్థిరమైన, అంచనా వేయదగిన డిజిటల్ వ్యవస్థను నిర్మించిందని వివరించారు. అలాగే బ్రిక్స్ దేశాల మధ్య డీపీఐ సహకారం పెంచుకోవాల్సి ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక సమావేశం, ప్రభావంతమైన పాలనకు డీపీఐ ఒక కీలక




సాధనమని పేర్కొన్నారు. ఇక టెలికం మోసాలను ఎదుర్కొనే సంచార్ సాథీ కార్యక్రమం గురించి మంత్రి డాక్టర్ పెమ్మసాని సోదాహరణగా వివరించారు.

**ఈ సదస్సులోని ప్రధాన అంశాలు..**

కనెక్టివిటీ, స్థిరమైన స్పేస్ వినియోగం, పర్యావరణ బాధ్యత, డిజిటల్ ఎకో సిస్టమ్‌లన్నీ బ్రిక్స్ లక్ష్యాలతో సారూప్యంగా ఉన్నాయన్నారు. భారత్ 2.18 లక్షల గ్రామాలకు భారత్ నెట్ ద్వారా కనెక్టివిటీ కల్పించడం, 95 శాతం జనాభాకు దేశీయ 4జీ టెక్నాలజీని అందించడం, కేవలం రెండేళ్లలో 4.70 లక్షల 5జీ సైట్లు ఏర్పాటు చేయడం, లోకల్ 5జీ ఉత్పత్తిని ప్రోత్సహించడం, అలాగే ప్రపంచంలోనే తక్కువ డేటా రేట్లు అందిస్తున్న అంశాలను ఈ సందర్భంగా పెమ్మసాని వివరించారు. సరైన స్పెక్ట్రం నిర్వహణ, బాధ్యతాయుతమైన స్పేస్ ట్రాఫిక్ నియంత్రణ కోసం బ్రిక్స్ దేశాల సహకారం అవసరమని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు.

## గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..!

# చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరే

కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగు లోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్ఫీ మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్‌క్షన్‌తో



ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20-34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్-19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు. కరోనా ఇన్ఫెక్షన్ మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయంపై అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న శాస్త్రవేత్తల బృందం ఇటీవల అధ్యయనంలో ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. గర్భదారణకు ముందు, గర్భదారణ సమయంలో కొవిడ్ ఇన్ఫెక్షన్ సంభవిస్తే.. గర్భం దాల్చిన 20వ వారానికి ముందు గర్భస్రావం అయ్యే ప్రమాదం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. గర్భధారణ సమయంలో కరోనా ఇన్ఫెక్షన్ గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మైకేలా సాండోవల్ చెప్పారు. ఈ క్రమంలో మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు

**బెంగళూరు :** కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్‌పై వివాదం ముదురుతోన్న వేళ కమల్ హాసన్ తాజాగా స్పందించారు. కమల్ సారీ చెప్పాల్సిందేనంటూ వస్తోన్న డిమాండ్లు, హైకోర్టు కామెంట్స్ నేపథ్యంలో తాజాగా కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు లెటర్ రాశారు. తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారంటూ రాసుకొచ్చారు.రాజ్ కుమార్ కుటుంబంతో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడుతూ.. కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్‌ను అక్కడి వారు అపార్థం చేసుకోవడం బాధగా ఉందని కమల్ అన్నారు. తమిళం, కన్నడ ప్రజలు ఒకే ఫ్యామిలీ అని చెప్పడమే తన ఉద్దేశమని.. అంతే తప్ప ఏ భాషను తక్కువ చేయడం కాదంటూ లేఖలో పేర్కొన్నారు.ఒక భాష.. మరో భాషపై ఆధిపత్యం చెలాయించడాన్ని తాను వ్యతిరేకిస్తానని.. అన్నీ భాషలకు సమాన గౌరవం కోసం నిలుస్తానని కమల్ లెటర్‌లో పేర్కొన్నారు. 'తమిళంలాగే కన్నడ భాషకు సాంస్కృతిక నేపథ్యం ఉంది. దాన్ని నేను ఆరాధిస్తాను. కన్నడిగుల ఆదరణ నా కెరీర్ మొత్తం ఉంది. అందుకు నేను చాలా సంతోషిస్తున్నా. భాష పట్ల నా ప్రేమ నిజమైంది. కన్నడిగులు తమ మాతృభాషను ప్రేమించడాన్ని నేను గౌరవిస్తున్నా. తమిళం, కన్నడ, తెలుగు, మలయాళం ఇలా అన్నీ భాషలతోనూ నాకు ఎప్పటి నుంచే అనుబంధం ఉంది.నాకు సినిమా భాష తెలుసు. అది యూనివర్సల్ లాంగ్వేజ్. దానికి ప్రేమ, అనుబంధం మాత్రమే తెలుసు. అలా మన మధ్య ఉన్న బంధం గురించే మాట్లాడాను. ఈ ప్రేమ, బంధం గురించి నాకు నా సీనియర్లు చెప్పారు. ఆ ప్రేమ, అభిమానంతోనే శివరాజ్ కుమార్ (శివన్న) ఆడియో రిలీజ్ ఫంక్షన్‌కు హాజరయ్యారు. ఈ పరిణామాలతో ఆయన ఇబ్బందిపడడం విచారకరం. ఏది ఏమైనా మా మధ్య బంధం ఎప్పటికీ ఇలాగే ఉంటుంది. సినిమా.. ప్రజల మధ్య వారధిలాంటిది. అశాంతి, శత్రుత్వాన్ని నేను ఎప్పుడూ కోరుకోను.' అంటూ పేర్కొన్నారు.'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ వేడుకలో కమల్.. 'కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది' అంటూ కామెంట్స్ చేశారు. దీనిపై అధికార, విపక్ష సభ్యులతో పాటు కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్ సారీ చెప్పాలని.. లేకుంటే 'థగ్ లైఫ్' మూవీ రిలీజ్ అడ్డుకుంటామంటూ వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు.. కమల్ సైతం ఈ విషయంపై వెనక్కి తగ్గలేదు. 'థగ్ లైఫ్' మూవీని బ్యాన్ చేయాలంటూ కేఎఫ్‌సీసీ తాజాగా కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేయగా విచారించిన న్యాయస్థానం కమల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరేమైనా భాషావేత్తనా?, చరిత్రకారుడా?.. ఒక్క 'సారీ' చెబితే ఇంత దూరం రాదు కదా? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా కమల్ కేఎఫ్‌సీసీకి లేఖ రాశారు. ఎక్కడా సారీ చెప్పకపోయినా.. తన కామెంట్స్‌పై వివరణ ఇచ్చారు.

## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ

భోపాల్: పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ లొంగిపోయారని విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన పార్టీ కన్వెన్షన్‌లో పాల్గొని రాహుల్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే.. మోదీకి ట్రంప్ ఫోన్ చేశారు. మోదీజీ.. ఏం చేస్తున్నారని ఫోన్‌లో ట్రంప్ అడిగారు. నరేందర్ .. సరెండర్ అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు " అని విమర్శించారు.

హనీమూన్‌కి వెళ్లిన జంట అదృశ్యం.. భర్త మృతదేహం గుర్తింపు

"అమెరికా బెదిరింపులను సైతం లెక్క చేయకుండా ఇందిరా గాంధీ హయాములో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. అగ్రరాజ్యాలకు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడింది. ఎప్పటికీ తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్.. వీరంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే"అని అన్నారు.

## నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

**న్యూ డిల్లీ :** ;ఆఫ్రికా దేశం ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి మూసా కాంబోకు విలేకరులకు తెలిపారు.నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం..

## ఆరేళ్లలో తొలిసారి!

**ఇంటర్నెట్ డెస్క్:** కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది.




ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు.

ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫ్రాడ్‌పై నివేదిక కోరిన కాగ్

**గాంధీ భవన్ :** తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్న బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌పై పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను ఈ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లూటీ చేశారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు చెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో కేంద్రం పొందు పరిచిన అంశాలనే తాము బయట పెడుతున్నామన్నారు. కోడింగ్ విధానంపై ఏడాదికి రూ. 4 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే రూ. 4 కోట్లు అవుతాయా..? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తానంటూ రెండు సంస్థల నుంచే అనుమతి తీసుకున్నారని గుర్తు చేశారు. అంతేకాదు.. ఈ - టెండర్ ప్రక్రియ సైతం చేయ లేదని చెప్పారు. అంబేద్కర్ పేరు చెప్పి...దళిత విద్యార్థుల పేరుతో లూటీ చేశారంటూ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌పై సామా రామ్మోహన్ రెడ్డి నిప్పులు చెరిగారు. దీనికి ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఐఐటీ.. జేఈఈ ఆన్‌లైన్ కోర్స్‌కి రూ.20 కోట్లు ఖర్చు పెట్టారని..




దీనికి టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి సైతం లేదని వివరించారు. ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడింగ్‌కి తమ ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని చెప్పారు. అదీ కూడా తమ ప్రభుత్వం నేర్పిస్తుందని చెప్పారు. ఆర్ ఎస్ ప్రవీణ్ ఫ్రాడ్‌పై ప్రభుతాన్ని కాగ్ నివేదిక కోరిందన్నారు. అదే విధంగా సమ్మర్ క్యాంప్‌ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారని పేర్కొన్నారు. 11 ఏళ్లలో ఎస్సీ గురుకులాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ లేదన్నారు. కానీ ప్రస్తుతం సీట్లు అన్నీ భర్తీ అయ్యాయని చెప్పారు. చివరకు యూనిఫాం..దుప్పట్లు కూడా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలి పెట్ట లేదని చెప్పారు.

# తెలంగాణ ప్రతిష్ట పెంచిన అందాల పోటీలు

**హైదరాబాద్ :** దాదాపు నెల రోజుల పాటు జరిగిన మిస్ వరల్డ్ పోటీలు ముగిసాయి. రకరకాలఈవెంట్స్ లో భాగం గా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు తెలంగాణ ప్రతిష్టను పెంచాయి. బిగ్ ఫోర్ బ్యూటీ కాంటెస్ట్ లలో ( మిస్ యూనివర్స్, మిస్ ఇంటర్నేషనల్, మిస్ ఎర్త్ , మిస్ వరల్డ్ )ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ముగిశాయి. నెల రోజులపాటు ప్రపంచ సుందరీమణులంతా తెలంగాణలో సందడి చేశారు. ఈ పోటీలు కేవలం అంద గత్తెల ఎంపిక మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, ప్రత్యేక ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందీ అం దాల పండుగ. వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన సుందరీ మణుల సామాజిక సేవా కోణం ప్రదర్శితమైంది. మిస్ వరల్డ్ పోటీలకు భారత్ మూడోసారి ఆతిథ్యం ఇచ్చింది. 1996లో ఇండియన్ సిలికాన్ వ్యాలీగా పేరుపొందిన బెంగళూరు ఆతిథ్యం ఇవ్వగా, 2024లో మన దేశ ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబయి వేదికైంది. గతేడాదే మన దేశ ఆతిథ్యం రుచి చూసిన మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ మరోసారి ఇండియాలోనే ఈ పోటీలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈదఫా అందుకు సిటీ ఆఫ్ పెరల్స్ గా ప్రపంచంలో గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరాన్ని వేదికగా ఎంచుకుంది. మే 10, 2025న ప్రారంభమైన ఈ పోటీలు నెల రోజుల పాటు సాగాయి. ఈ అతి పెద్ద అందాల సుందరాంగుల పండుగలో 108 దేశాల అందగత్తెలు మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీ పడ్డారు.మిస్ వరల్డ్ 2025 వేడుకల్లో తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నెల రోజుల పాటు సాగిన అందాల పండుగలో ప్రపంచ సుందరీమణులు తెలంగాణ పర్యాటక స్థలాలు, చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. చార్మినార్, రామప్ప దేవాలయం, నాగార్జున సాగర్ లోని బుద్ద వనం, యాదాద్రి దేవాలయం వంటి ప్రాంతాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాలను చూసి వారు అబ్బురపడ్డారు. అంతే కాకుండా నవ తెలంగాణకు నిదర్శనమైన తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, నూతన సచి వాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి పర్యాటక ప్రాంతాలను, నిర్మాణాలను చూసి అచ్చెరువొందారు. అంతే కాకుండా తెలం గాణ స్థానిక కళలను వీక్షించారు. సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. స్థానిక నృత్యాలను అనుసరిస్తూ వారు చిందు లేశారు. దాకేవలం ర్యాంపులపై హోయలొలి కిస్తూ నడవట మే కాదు సామాజిక బాధ్యతలో తాము అంటూ నిర్వహించే బ్యూటీ విత్ ఏ పర్పస్ కాంటెస్ట్ ఈ అందాల పోటీల్లో హైలెట్ గా చెప్పవచ్చు. ఇందులో పోటీ పడ్డ అందగత్తెలందరూ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. మన దేశం నుంచి పోటీ పడ్డ నందినీ గుప్తా ప్రాజెక్ట్ ఏక్తాను ప్రదర్శించారు. దివ్యాంగుల పట్ల అవగాహన, వారి పట్ల దయ,కరుణను పెంచే ప్రాజెక్టు ఇది. అయితే ఈ పోటీలో పైప్ లైన్ ఫర్ లైఫ్ లైన్ ప్రాజెక్టును ప్రదర్శించిన




ఇండోనేషియా కాంటెస్ట్ మోనికా కెజియా సెంబరింగ్ , బ్యూటి విత్ ఏ పర్పస్ పోటీలో గెలుపొందారు. పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్య సదుపాయలను మెరుగుపర్చే ప్రాజెక్టు ఇది.మిస్ వరల్డ్ 2025లో మరో ప్రధాన ఆకర్షణ గచ్చిబౌలి ఇండోర్ స్డేడియంలో జరిగిన అందాల భామల స్పోర్ట్స్ ఛాలెంజ్ పోటీలు. ఈ ఛాలెంజ్ లో ప్రధానంగా మల్లఖంబ, యోగా, మార్షల్ ఆర్ట్స్, వంటి భారతీయ సంప్రదాయ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు. వీటితోపాటు స్కేటింగ్, జిమ్నాస్టిక్, షాట్ పుట్, బ్యాట్మింటన్, ఫుట్ బాల్ షూటౌట్స్, స్ప్రింట్, జుంబా సెషన్ వంటివి నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్న పిల్లల్లా వీరంతా పాల్గొని కేరింతలు కొట్టారు. ఇందులో మిస్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా గోల్డ్ మెడల్ గెల్చుకున్నారు శిల్పకళావేదికగా ప్రపంచ సుందరీమణులంతా వారి కున్న టాలెంట్స్ ను ప్రదర్శించే పోటీలో ఉత్సాహంగా పాల్గొనడం ఈ ఈవెంట్లో మరో ముఖ్య ఆకర్షణ. వీరంతా సంగీత వాయి ద్యాలు వాయించడం, పాటలు పాడటం, వారి స్థానిక నృత్య రీతులను ప్రదర్శించడం వంటివి చేసి ఆకట్టుకున్నారు. అంతే కాకుండా కవిత్వం, ఉపన్యాస పోటీలు, ఏక పాత్రాభినయనం వంటి నైపుణ్యాలతో ఆకట్టుకున్నారు. చిన్న నాటికలు వేసి తమ నటనా సామర్థ్యాన్ని బయటపెట్టారు. ఇందులో మిస్ నైజిరీయ్ ఆడా ఓలువ్మి తన పాటలు, డాన్స్ లతో ఉర్రూతలూ గించారు. ఇక తెలుగులో బాగా వైరల్ అయిన రాను ముంబయికి నే రాను అనే పాట పాడి, ఆఫ్రికన్- ఇండియన్ స్టైల్ లోఆ పాటకు డ్యాన్స్ చేసి వేసిన స్టెప్పులు సూపర్ డూపర్ గా ఆకట్టుకున్నాయివరల్డ్ -2025 ఫైనల్స్ పోటీల్లో మిస్ వరల్డ్ 2016 విజేత స్టెఫానీ డెల్వాలే, ఇండియన్ టీవీ ప్రజెంటర్ సచిన్ కుంభార్ తమ వాఖ్యానంతో అదరగొట్టారు. బాలీవుడ్ స్టార్స్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ చేసిన డ్యాన్సులు ఆహుతులను ఆలరించాయి. ఇషాన్ ఖట్టర్ ఆర్. ఆర్. ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు వేసిన స్టెప్పులు అక్కడికి ప్రపంచ సుందరీమణులు లేచి ఆడేలా చేశాయి.మిస్ వరల్డ్ జడ్జి ప్యానెల్ లో మన భారతీయులే ఎక్కువ మంది ఉండటం విశేషంగా చెప్పాలి. ఇందులో సినీ యాక్టర్ సోనూ సూద్, రానా, నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ డా. కరీనా టర్రెల్, మిస్ వరల్డ్ ఛైర్ పర్సన్ జూలియా మెర్లీ, మిస్ వరల్డ్ 2017 మానుషి చిల్లర్, ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, వ్యాపారవేత్త సుధారెడ్డి ఉన్నారు. ఈ వేడుకల్లోనే సోనూ సూద్ ప్రముఖ మానవతా వాదిగా ప్రత్యేక గౌరవాన్ని రానా చేతుల మీదుగా పొందారు.ఈ ఏడాది మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైంది. 1770 వజ్రాలతో 175.49 క్యారెట్ల మొత్తంలో, 18 క్యారెట్ వైట్ గోల్డ్ తో ఈ కిరీటం తయారు చేశారు. దీని విలువ మూడు కోట్లు. ప్రైజ్ మనీ 8.5 కోట్లు గా ప్రకటిం చారు. ఈ సంవత్సరం మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైన దిగా నిలిచింది.మిస్ వరల్డ్ 72 ఎడిషన్లలో గతంలో ఎన్నడూ లేనిది, తొలిసారి థాయ్‌లాండ్ ఈ కిరీటాన్ని దక్కించుకుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో థాయ్ లాండ్ అందగత్తె సుచాత చాయాంగ్రి శ్రీ విజేతగా నిలిచారు. ఫస్ట్ రన్నరప్ గా ఇథియోపియాకు చెందిన హాసెట్ డెరెజె ఫస్ట్ రన్నరప్ గా నిలిచారు. ఇలా ఇథియోపియా నుంచి పోటీ పడిన ఓ సుందరీమణికి ఫస్ట్ రన్నరప్ రావడం 72 ఎడిషన్లలో ఇదే తొలిసారి. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో ఇదీ ఓ హైలెట్ .

# అమల్లోకి స్లాట్ బుకింగ్ విధానం

**హైదరాబాద్ :** రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం? స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం అమల్లోకి రానుంది. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.ఈ సరికొత్త విధానంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.స్లాట్ బుకింగ్ విధానంతో సత్ఫలితాలు వచ్చాయని మంత్రి పొంగులేటి చెప్పారు. పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు చేసిన చోట్ల? ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయిందని? పారదర్శకంగా మెరుగైన సేవలు అందాయని చెప్పారు. 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు.ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. గత పద్ధతితో పోల్చితే?. స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని పేర్కొన్నారు.అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేథ( ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ అందుబాటులో ఉంటుంది. ఇందుకోసం 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయి. అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుంది. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ? ఏఐ చాట్‌బాట్ - మేథ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు.త్వరలో డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను తీసుకువస్తామని మంత్రి పొంగులేటి తాజాగా ప్రకటించారు. డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇందులో అందుబా టులో ఉంచుతామన్నారు. ఈ మాడ్యూల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయని వివరించారు.ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయి. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది.బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలుచేస్తున్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు.

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## తెలంగాణలో పెరుగుతున్న కోవిడ్ కేసులు

-మొదటిపేజీ తరువాయి

ఉంటుంది. కాకపోతే చాలా మైల్డ్ లక్షణాలు ఉంటాయి. సాధారణంగా కొన్ని జాగ్రత్తలు ప్రజలు పాటించాల్సిందే. వృద్ధులు, కోమోర్బిడిటీస్ ఉన్నవాళ్లు అప్రమత్తంగా ఉండాలి.. వేరియంట్ అనేది కాలంతో పాటు మారుతూ ఉంటుంది. దాని ఎఫెక్ట్ ఎలా ఉంటుందనేది ముఖ్యం. ఇప్పుడు మైల్డ్ లక్షణాలు ఉంటున్నాయి" అని రవీందర్ నాయక్ వివరించారు. ప్రజలు పానిక్ కావొద్దు. అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలకు మార్గదర్శ కాలు, సూచనలు పంపిస్తున్నాం, కేంద్ర ఆరోగ్య శాఖ, ఐసీఎంఆర్ గైడ్ లైన్స్ ఫాలో అవుతున్నాం. మన దగ్గర పరిస్థితి కేంద్రానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని రవీందర్ నాయక్ తెలిపారు.

## అత్యంత పారదర్శకంగా 'భూభారతి'

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

## ఒక్క ఛాన్స్?

మొదటిపేజీ తరువాయి

నాయకుల అభిప్రాయంగా తెలుస్తోంది. కానీ? ఇక్కడే అసలైన డౌట్ వస్తోందట కొందరికి. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్‌ని అడిగితే.. మంత్రి పదవులు ఇప్పిస్తారా? పదవులు ఎవరికి ఇవ్వాలో ఇన్చార్జే పార్టీ పెద్దలకు సూచిస్తున్నారా? ఆమెకు ఆ స్థాయి పవర్ ఉందా అని చర్చించుకుంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. పార్టీ పదవులంటే? నేరుగా పిసిసి అధ్యక్షుడికో, ఏఐసీసీలోనో చెప్పి రికమెండ్ చేయొచ్చు. కానీ? కేబినెట్ బెర్తల పవర్‌ని కూడా మీనాక్షి నటరాజన్‌కు ఇచ్చారా అలా లేనప్పుడు వీళ్ళంతా వెళ్ళి ఆమెను ఎందుకు కలుస్తున్నారన్నది పార్టీలోని కొన్ని వర్గాలను వేధిస్తున్న ప్రశ్న. కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరుగుతుందో ఇప్పటికీ ఒక డేట్ అంటూ ఫిక్స్ అవలేదు. కానీ.. ఈ మీటింగులు, నాకు ఒక్క ఛాన్స్ ప్లీజ్ అన్న పోటా పోటీ విన్నపాలతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం వేడెక్కుతోంది. అదే సమయంలో కేడర్లో సైతం గందరగోళం పెరుగుతోందట.

## ఫ్లెక్సీలపైనే చర్చంతా

**హైదరాబాద్ :** ఎవరు ఔనన్నా కాదన్నా.. ఎవరు ఒప్పకున్నా.. ఒప్పుకోకున్నా.. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం మొత్తం కల్వకుంట్ల కవిత చుట్టూ తిరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత కుమార్తెగా కాకుండా.. ఆమె పార్టీకి భిన్నంగా సొంత శైలిలో ముందుకు కదులుతున్న తీరు చుట్టూనే ఇప్పుడు తెలంగాణ రాజకీయం పరిభ్రమిస్తోంది. తలలు పండిన రాజకీయ విశ్లేషకులు సైతం.. కవితకు ఇంతటి ప్రాధాన్యత ఎలా వచ్చిందని విస్మయం చెందుతున్నారంటే అతిశయోక్తి లేదు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ లీకైన క్షణం నుంచీ మీడియా మొత్తం కవిత చుట్టూనే తిరుగుతోం దనడంలో ఆశ్చర్యంలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సమయంలో కూడా కవితకు అత్యంత ప్రాధాన్యత లభిస్తున్నది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసం ఎదుట వెలిసిన ఫ్లెక్సీలు ఇప్పుడు? టాక్ ఆఫ్ ది స్టేట్ గా మారిపోయాయి. అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. యోధుడి కుమార్తెకు భయమన్నదే లేదు అన్న క్యాప్షన్ తో ఉన్న ఫ్లెక్సీ అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ ఫ్లెక్సీ చుట్టూ గులాబి జెండాలు ఉన్నప్పటికీ వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావనే లేదు. ఇక ఆ ఫ్లెక్సీలలో కవిత తెలంగాణ బొగ్గుగని కార్మికుల కమిటీ కండువా ధరించి ఉన్న ఫొటో ఉంది. ఇప్పుడీ ఫ్లెక్సీల చుట్టూనే చర్చ నడుస్తోంది. కవిత రాజకీయ అడుగులు ఎటు అన్న చర్చ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరు వంటి అంశాలను కూడా మరుగున పరిచేసిందని పరిశీలకులు అంటున్నారు. లంగాణలో ఇప్పుడు రాజకీయాలన్నీ కల్వకుంట్ల కవిత చుట్టూనే తిరుగుతున్నాయి. తండ్రికి రాసిన లేఖ లీక్ తరువాత జరిగిన పరిణామాలు ఆమె బీఆర్ఎస్ తో తెగతెంపులు చేసుకోవడం ఖాయమన్న సంకేతాలనే ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావన, ప్రమేయం లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే ఆమె ఆమె తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా వెలసిన ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఎక్కడా బీఆర్ఎస్ పేరు కానీ, బీఆర్ఎస్ జెండా కానీ లేదు. అయితే కేసీఆర్, జయశంకర్ ఫొటోలు మాత్రం ప్రముఖంగా ఉన్నాయి. ఇప్పుడు ఆమె తాజాగా ప్రారంభించిన జాగృతి కార్యాలయమే ఒక వేళ ఆమె రాజకీయ పార్టీ ప్రారంభిస్తే.. ఆ పార్టీ కార్యాలయంగా మారినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో నేడో, రేపో కవిత కొత్త పార్టీ ప్రకటన ఉంటుందన్న అభిప్రాయం కూడా రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతోంది. అయితే ఇక్కడే ఒక సందేహాన్ని కూడా పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. కవిత బీఆర్ఎస్ కు దూరంగా వేస్తున్న రాజకీయ అడుగుల వెనుక ఆమె తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహం ఉందా అన్నదే అ సందేహం. మామూలుగా అయితే కవిత తీరు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ కు స్పష్టమైన హెచ్చరికగానే భావించాల్సి ఉంటుంది. ఆమె బాహాటంగానే తన సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకించారు. అదే సమయంలో కేసీఆర్ ను దేవుడిగా అభివర్ణించారు. ఇప్పుడు కవిత తన సొంత పార్టీని ప్రకటిస్తే ఏం జరుగుతుంది? తమిళనాడులో డీఎంకే, ఏఐఏడిఎంకేలా బీఆర్ఎస్ రెండుగా నిట్టనిలువుగా చీలిపోతుందా? బీఆర్ఎస్ నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలను కవిత తన వైపునకు తిప్పుకోగలరా? అంటే ఆమెకు అంత సీన్ లేదన్న సమాధానమే అన్ని వర్గాల నుంచీ వస్తోంది. అయితే తమిళనాడులో డీఎంకే అన్నాడీఎంకేలు ఆ రాష్ట్రంలో జాతీయ పార్టీలకు అవకాశం, చోటు లేకుండా చేశాయి. ఇప్పుడు కవిత వేరుకుంపటి కూడా అలాంటి వాతావరణం సృష్టించడానికేనా అని పరిశీలకులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ అదే కారణమై ఉంటే మాత్రం కవిత అడుగుల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు. ఎందుకంటే రాజకీయంగా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి దానిని నిర్వహించేంత స్థాయి కవితకు లేదని అంటున్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ




ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలవద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హెూటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయి కూడా. బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# సంక్షోభాల్లో పిల్లలు బలవుతున్నారా!



యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది. యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్‌మైన్స్, విస్ఫోట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సొమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘానిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది. 2021 – 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది. 1982లో లెబనాన్ – పాలస్తీనా యుద్ధంలో అమఆయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్‌న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్యోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింకకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం–2025 ఇతివృత్తంగా "శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాధిత పిల్లల బాధను అర్థం చేసుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నేడు ఉక్రెయిన్ – రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్‌లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్‌లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది. యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

## మాజీ మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సిద్దిపేట శాసనసభ్యుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నీ హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజసిన ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహా రెడ్డి.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని చెరుకూరు బర్కత్ పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో, బిఆర్ఎస్ యువ నాయకులు ఉప్పల్ వెంకటేష్ అన్న సైన్యం సభ్యులు, మీసాల రాజు చిన్నయ్య, నరసింహ, గర్భిణీ స్త్రీలు గ్రామ పెద్దలు మహిళలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి

**శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలి**

**ఇండస్ట్రియల్ పార్క్ కోసం 70 ఎకరాల ఎంజాయ్ మెంట్ సర్వే చేపట్టాలి**

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అభివృద్ధి పనుల కోసం అనువైన భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**మంథని :** మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంగులురు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ మంథని పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్ అండ్ బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో మార్నింగ్ వాక్

**వనపర్తి :** పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి పానగల్ రోడ్డు గల రోడ్డు విస్తరణ బాధితులను వనపర్తి పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ కోసం సహకరించాలని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. గతంలో రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలను పట్టించుకోకుండా నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేశారు గత పాలకులు మాట ఇచ్చి మాట తప్పారని అని బాధితులు వాపోయారు. రోడ్డు విస్తరణలో భాగంగా పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మాట ఇచ్చి మోసం చేశారని బాధితులు పేర్కొన్నారు.

## మా భూములు మాకు ఇవ్వాలి

**దేవరకొండ ఆర్డీవో కార్యాలయం ముందు రైతుల ధర్నా**

**నల్గొండ :** దేవరకొండ ఆర్డిఓ ఆఫీస్ ముందు కొండమల్లేపల్లి మండలం జానీగాని తండా, దేవరోనితండా రైతులు ధర్నాకు దిగారు. పెండ్లిపాకల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన వారికి మా గ్రామాల్లో భూములు ఇవ్వోదంటూ ఆందోళన చేసారు. అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన, దేవరకొండ బస్టాండ్ ఎదురుగా రాస్తారోకో చేసారు. కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన పెండ్లిపాకల, గుడితండ గ్రామస్థులకు మండల పరిధిలోని దేవరకొండ జానీ జానీ తండా గ్రామాలలో రిహాబిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గాను ప్రభుత్వం చేస్తున్న సర్వే నిలిపివేయాలని రెండు తండాలకు చెందిన రైతులు మంగళవారం దేవరకొండలో ఆందోళన చేపట్టారు. పెండ్లిపాకుల రిజర్వాయర్లో భూములు కోల్పోతున్న ఆయా గ్రామాల భూ నిర్వాసితులకు వారి గ్రామాల్లోనే భూములు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి దండ వేసి దేవరకొండ బస్టాండ్ ఎదుట రాస్తారోకో చూపెట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

# అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష





**అగ్నిధారన్యూస్** గోదావరిఖని మంగళవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లోరామగుండం నగర పాలక సంస్థతో పాటు వివిధ విభాగాల అధికారులు సిబ్బందితో నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తో కలిసి ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరించాల్సిన భాధ్యత క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నమున్సిపల్ వార్డు అధికారులు తీసుకోవాలని, అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేటట్లు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని వార్డు అధికారులకు సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వ గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని పారిశుధ్ధ్య కార్మికుల సేవలతో ప్రజల ఆరోగ్యం నగర సౌందర్యం ముడిపడి ఉన్నందున ఎలాంటి లోటు పాట్లు లేకుండా పటిష్టంగా పారిశుధ్ధ్య సేవలు అందించాలని నగర పాలక సంస్థలో అవసరమైన పారిశుధ్ధ్య సిబ్బంది వాహనాలు అందుబాటులో ఉన్నందున నిబద్ధత తో పని చేసి నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని, చీకట్లో అవాంఛనీయ సంఘటనలునియంత్రించడానికి వీధి దీపాలన్నీ వెలిగేలా చూడాలని,రాబోయే వర్షాకాలం దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని వీధి దీపాల నిర్వాహక సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అభివృద్ధి పని నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని,రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో బోగన్ విల్లా పామ్ ట్రీ తదితర జాతులకు చెందిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని,అలాగే ప్రహరీ గోడల ప్రక్కన రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని ఎన్ టి పి సి అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంకార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి,వాటి సంరక్షణా చర్యలు చేపట్టాలని అన్నారు. శాలపల్లి రోడ్డు విస్తరణకు సహకరించాలని ఎన్ టి పి సి అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని రామగుండం ఎం ఆర్ ఓ ను ఆదేశించారు. గ్రామాల నుండి రాజీవ్ రహదారిలోకి ప్రవేశించే క్రమంలో తరచుగా ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో అవసరమమైన చోట్ల గ్రామ రహదారి పై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులు హెచ్ కె ఆర్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. లారీలు మెయిన్ రోడ్ల ప్రక్కన నిలపకుండా ఆటో నగర్ లోనే పార్కింగ్ చేసుకునేలా చూడాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారి వెంబడి రోడ్డు కుఅడ్డుగా ఉన్న విద్యుత్ టవర్లు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. మల్కాపూర్ శివారులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వీలుగా లోతట్టు ప్రాంతాన్ని మట్టితో పూడ్చి చదును చేయాలని సింగరేణి అధికారులను కోరారు. అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న ఎస్ టి పి నిర్మాణ పనులను వేగిరం చేయాలని అన్నారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ వర్షాకాలంలో శాంతి నగర్ ప్రాంతం ముంపుకు గురి కాకుండా నాలా నిర్మాణం చేపట్టాలని ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మరియురామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ పనులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె, అరుణ శ్రీ ఎం ఎల్ ఎ కు వివరించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో ఉత్తమ పని తీరు కనబర్చిన వార్డు అధికారులకు వివిధ విభాగాల అధికారులకు, పురస్కారాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎ సి పి లు ఎం.రమేష్, సి హెచ్ శ్రీనివాస్ నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఎస్ ఇ శివానంద్ ఇ ఇ రామన్ ఎ సి పి శ్రీ హరి రామగుండం తహశీల్దార్ దత్తు ప్రసాద్ ఎన్ టి పి సి అధికారులు మయాంక్ బాల సుబ్రహ్మణ్యన్ సూర్యనారాయణ,ప్రవీణ్ చౌదరి,సింగరేణి అధికారులు వసంత్ కుమార్ సునీత ధనుంజయ్ సాంబశివ రావు కుమార స్వామి సత్యా రావు ఎన్ పి డి సి ఎల్ . డి ఇ ప్రభాకర్ ఎ డి ఇ లు వెంకటేశ్వర్లు రమేష్ డి ఎఫ్ ఓ శివయ్య ఎఫ్ ఆర్ ఓ ఎం .వి నాయక్ ఆర్ బి అధికారులు జావీద్ హెచ్ కె ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5న సులబ్ కార్మికుల సమస్యల పై చలో కొత్తగూడెం




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సింగరేణి వ్యాప్తంగా సులబ్ కాంప్లెక్స్ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధహక్కులు పీఎఫ్, ఈఎస్ఐసౌకర్యంకలిగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న చలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా లో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ ప్రెస్ మీట్ లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ... సింగరేణి లో సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు పిఎఫ్, ఈ ఎస్ ఐ, వైద్య సౌకర్యం కల్పించాలనీ ఈ సులబ్ కార్మికుల ను సింగరేణి యాజమాన్యంపట్టించుకోవడం లేదన్నారు.సులబ్ కార్మికుల నివాసం ఆ వాసనలో ఆ మలమూత్రాల విసర్జనలో వాళు ృకుళ్లిపోతూకుమిలిపోతూ అక్కడే కాలం ఏళ్ల తీస్తున్నటుడీవంటి పరిస్థితి వుంది. కానీ ఇంత చేసిన వాళ్లకు సరైనటువంటి సౌకర్యాలు గాని వేతనాలు గానీ సింగరేణి యాజమాన్యం కల్పించకుండా చాలా చిన్న చూపు చూస్తున్నటువంటి పరిస్థితి వుంది.సులబ్ ఇంటర్నేషనల్ మీద వేసి తప్పించుకుంటున్నటు వంటి పరిస్థితి చూస్తున్నాం. సులభ ఇంటర్నేషనల్ కూడా బాధ్యతారహితంగా లాభార్జన ధ్యేయంగా లక్షల రూపాయలు దోస్తునటువంటి పరిస్థితి ఉంది. ఇవాళ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీసం వైద్యం తమ హాస్పిటల్ లో ఔట్ పేషెంట్స్ గా చూయించేటువంటి హాస్పిటల్ బుక్స్ కానీ ఈఎస్ఐ హాస్పిటల్స్ సౌకర్యం లేవు ప్రావిడెంట్ ఫండ్ ఆ కటింగ్ లేదు. ఈ సమస్యల పై ఐ ఎఫ్ టీ యు నాయకత్వంలో అనేక సార్లు ధర్నాలు చేసిన వీళ్ళ గోడును యాజమాన్యానికి చెప్పిన ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం చూపలేదు. ఏరియర్స్ కొంతమందికి ఇవ్వలేదు ఏరియర్స్ విషయంలో మళ్ళీ మేనేజ్మెంట్ దృష్టి తీసుకెళ్లి ఆందోళన చేస్తే తప్పమిగతావాళ్ళకిఇవ్వలేదు. కాబట్టి సులభ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కై ఐ ఎఫ్ టీ యు నాయకత్వంలో జూన్ 5న సింగరేణి హెడ్ ఆఫీస్ కొత్తగూడెంలో పెద్ద ఎత్తునధర్నాకుపిలుపునివ్వడంజరిగింది. సింగరేణి యాజమాన్యం స్పందించి సులబ్ ఇంటర్నేషనల్ ఏజెన్సీ పై చర్యలు చేపట్టి స్వయంగా సింగరేణి యజమాన్యమే వీరి బాగోగులు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లో ఐఎఫ్టి యు నాయకులు నరేష్ రాజేశం, సాంబయ్య, సారయ్య, తిరుపతి, శ్రీనివాస్, సంతోష్, మరియు సులభ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 3** జూన్ 3, 2025 సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధన కు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ..వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో,అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో,ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీ.ఎం.లతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు, ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు.ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,బొగ్గు నాణ్యత,రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు.పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. భూ గర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని,ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ,డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి.పి.ఎ.మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు,కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ హెల్త్ కార్డుల పంపిణీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** పారిశుధ్ధ్య సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ ఎఫ్ఎసి జె.అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్ధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్ లుగా గా పని చేస్తున్న 18 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగామాట్లాడుతూ...రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వచ్చే రూ 10 లక్షల రూపాయలకు అదనంగా ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ద్వారా మరో ఐదు లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చని తెలిపారు. త్వరలోనే మరికొంత మంది డ్రెయిన్ క్లీనర్లకు కూడా ఈ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు వైద్య సంస్థల సహకారంతో పారిశుధ్ధ్య కార్మికుల కొరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఇ ఇ రామన్ సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం కుమార స్వామి కిరణ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలి.

**సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ డిమాండ్.**




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 9వ డివిజన్ జనగామ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని, ఇందులో ఇతర డివిజన్ లకు చెందిన ఓట్లను, ప్రాంతాలను కలుపకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 1998 లో రామగుండం నోటిఫైడ్ ఏరియా నుంచి మున్సిపల్ గా మార్చిన తర్వాత జనగామ ను మొదటి సారి మున్సిపల్ ఎన్నికల సమయంలో 8వ వార్డు గా మార్చి అందులో బాపుజీనగర్ ను కలిపారని ఆయన అన్నారు, రెండో సారి ఎన్నికల సమయంలో 10 వ డివిజన్ గా మార్చి గంగానగర్ ను కలిపారని, మూడో సారి జరిగిన ఎన్నికల సమయంలో 9 వ డివిజన్ గా మార్చి గంగానగర్, జి.ఎం.కాలనీ లను కొంత భాగం కలిపారని ఆయన అన్నారు. దీని వల్ల గ్రామ ప్రజలు అనుకున్నంత అభివృద్ధి జరుగలేదని అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికీ ప్రజలు గ్రామ అభివృద్ధి సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం, ఎన్నికల సంఘం రామగుండం నగర పాలక సంస్థ లో డివిజన్ ల సంఖ్య 50 నుంచి 60 కి పెంచే అవకాశం ఉన్నందున జనగామ ను ప్రత్యేక డివిజన్ గా మార్చి అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక భద్రత అవగాహన డ్రైవ్




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 3** జూన్ 2025 నెలలో.. ఘోర ప్రమాదాల నివారణకు ప్రత్యేక భద్రతా అవగాహన డ్రైవ్ (స్పెషల్ సేఫ్టీ అవేర్నెస్ డ్రైవ్)లో భాగంగా,జూన్ 3,2025న ఉదయం కేకే ఓసీపీ (కేకే ఓసిపి)లో భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.2023 మరియు 2024 జూన్ నెలల్లో నిర్వహించిన భద్రతా డ్రైవ్‌లను అనుసరించి ఈ సంవత్సరం కూడా అన్ని బొగ్గు గనులు,విభాగాలలో ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా..జీ.ఎం (సేఫ్టీ) బెల్లంపల్లి వారు మాట్లాడుతూ గనిలో పనిచేసే ప్రతి ఒక్కరు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని మరియు ప్రమాద నివారణ కోసం వ్యక్తిగత బాధ్యతను గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రమాదాలను గుర్తించడం, నివారించడంపై అవగాహన పెంపొందించుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించబడింది.కేకే ఓసీపీలో జరిగిన కార్యక్రమంలో..జీఎం (సేఫ్టీ) బెల్లంపల్లి రీజియన్ కె. రఘుకుమార్,ఎస్ఓ ఎం.రవీందర్,మేనేజర్ కె.రామరాజు ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వెంకట వంశీధర్ పాల్గొన్నారు. ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ మాద్రి కుమారస్వామి, సీఎం ఓ ఈ ఐ మందమర్రి ఏరియా అధ్యక్షుడు ఎస్. రమేశ్ పాల్గొన్నారు.

# అమరవీరులను అవమానించేందుకే వివాదాస్థలములో స్థూపం

**జై తెలంగాణ అననోళ్ళు ముఖ్యమంత్రి,ఎం.ఎల్.ఎగా ఉండడం మన దుస్థితి**

**అమరవీరుల స్థూపం కలెక్టరేట్ సముదాయం ముందు పార్కులో ఏర్పాటు చేయాలి**

**రోడ్డులేనిచోట జయశంకర్ సార్ విగ్రహం ఎట్లా పెడతారు**

**గట్టు యాదవ్ జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వాల్మీకి సోదరులకు కేటాయించిన వివాదస్పద స్థలములో ఆదరాబాదరాగా స్థూపానికి స్థలం కేటాయించడం ఏం.ఎల్. ఎ అవగాహన రాహిత్యానికి,అమరులను అవమానించేందుకే అని గట్టు యాదవ్ మండిపడ్డారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గతములో అమరవీరుల ఏకశిలా స్థూపం కలెక్టరేట్ ముందు గల పార్కులో ఏర్పాటు చేయాలని నిర్ణయించారని అంతలోని ఎన్నికలు రావడం వల్ల వీలుకాలేదు అని అన్నారు. అమరవీరులకు కె.సి.ఆర్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి హైదరాబాద్ నడిబొడ్డులో సెక్రటేరియట్ ఎదురుగా అమరవీరుల స్థూపం నిర్మించారని అదేవిధంగా ఉద్యమ సమయములో గన్ పార్క్ నందు అమరవీరుల స్థూపం నిర్మించారని గుర్తు చేశారు. జై తెలంగాణ అననోళ్ళు నేడు సి.యం.,ఎం.ఎల్.ఎగా ఉండడం తెలంగాణ ప్రజల దురదృష్టం అని అమరవీరులను గౌరవించాలటే గౌరవప్రదమైన చౌరస్తాలో లేదంటే జనసమూహం రద్దీగా ఉండే ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు. వాల్మీకి సోదరులకు మున్సిపల్ తీర్మానంతో కేటాయించిన స్థలములో స్థూపాన్ని నిర్మించడం వల్ల కుల సంఘాలకు చిచ్చు పెట్టినవారవుతారని అన్నారు ఏం.ఎల్.ఏ నిర్ణయం మార్చుకొని అందరికీ అనువైన కలెక్టరేట్ సముదాయం ముందు పార్కులో ఏర్పాటు చేయాలి అని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు.జయశంకర్ విగ్రహం లేని రోడ్డులో పెడతామనడం హాస్యాస్పదం అని గట్టు ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి బై పాస్ రోడ్డు ఏర్పాటు చేస్తే తమ అనుచరుల ప్రయోజనాల కోసం కుట్రపన్ని బై పాస్ రోడ్డు నిలిపివేసిన ఏం.ఎల్.ఏ నేడు లేని రోడ్డు(కలెక్టరేట్ చౌరస్తా)లో జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేస్తానడం విడ్డూరంగా ఉందని అన్నారు. అసలు ఉద్యమకారులను కాదని నకిలీలకు సన్మానమా.. వేణు గోపాల్,మాజీ జె.ఏ.సి ఛైర్మెన్ ఉద్యమములో మొదటి నుండి ఉండి కష్టనష్టాలకు ఓర్చి,ఉద్యోగాలు ఫణంగా పెట్టి సకలజనుల సమ్మెలో వివిధ ఉద్యమాలలో కార్మిక సంఘాల ప్రతినిధులు,ఉద్యోగ సంఘ నాయకులు కార్మిక సంఘాల నాయకులు,కులసంఘాల నాయకులు పోరాడితే వాళ్లను కాదని నకిలీ ఉద్యమకారులు కాంగ్రెస్ కార్యకర్తలను ఏం.ఎల్.ఏ సన్మానించడం దురదృష్టకరం అని వేణు గోపాల్ అన్నారు. అమరవీరుల స్థూపాన్నీ అందరికి ఆమోదయోగ్యమైన మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిర్ణయించినట్లుగా కలెక్టరేట్ సముదాయం ముందు పార్కులో ఏర్పాటు చేయాలి అని వేణు గోపాల్ డిమాండ్ చేశారు. మా స్థల రక్షణకు వాల్మీకి సంఘాలు పోరాడతాయి. విజయ్ కుమార్ మార్కు ఫెడ్ డైరెక్టర్ ఉంగ్లం. తిరుమల్ మాజీ కౌన్సిలర్.వాల్మీకుల ఆత్మగౌరవం కోసం మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంఘానికి వివేకనందా చౌరస్తాలో విశాలమైన స్థలం కేటాయించారని కానీ నేడు ఏం.ఎల్.ఏ మా మనోభావాలు కించపరుస్తూ అందులోనే అమరవీరుల స్థూపానికి పూజా చేయడం సరియైనది కాదని కొందరు ఉద్దేశ్యపూర్వకంగా చెప్పిన మాటలు విని ఏం.ఎల్.ఏ నిర్ణయం తీసుకోవడాన్ని ఖండిస్తున్నామని అమరవీరుల స్థూపానికి మేము వ్యతిరేకం కాదు కానీ గౌరవప్రదమైన స్థానములో అత్యంత విలువలతో కలెక్టరేట్ సముదాయం ముందు పార్కులో ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ సమావేశములో నాగన్న యాదవ్,నీలస్వామి, జోహెబ్ హుస్సేన్ చిట్యాల.రాము,తోట.శ్రీను, తిరుపతియ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలి
- ఇండస్ట్రియల్ పార్క్ కోసం 70 ఎకరాల ఎంజాయ్ మెంట్ సర్వే చేపట్టాలి
- అభివృద్ధి పనుల కోసం అనువైన భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంగులురు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...**

మంథని పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్ అండ్ బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో సర్కారు బడులు

**విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ నీ గద్దె దింపుతాం**


**ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి,హన్మకొండ ఎంఈఓ కి వినతి.**

**ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్ డిమాండ్.**

**అగ్నిధారన్యూస్ హనుమకొండ** జూన్ 12న రాష్ట్రవ్యాప్తంగా తిరిగి విద్యా సంవత్సరం పు:న ప్రారంభం కానున్నప్పటికీ హనుమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు మాత్రం నేటికీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్ అన్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో విద్యాశాఖ ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ....**

కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప ఆచరణలో మాత్రం అడుగు అడుగు ముందుకు వెయ్యడం లేదని విమర్శించారు.. మండల కేంద్రంలో మరమ్మతులకి నోచుకోలేని పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ ఇలా సబ్జెక్టు అనుగుణంగా పాఠశాలలో టీచర్స్ లేరని.. దానివల్ల విద్యార్థులు విద్య పరంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. మండల కేంద్రంలో మర్కాజి, ఎల్ బి హెచ్ ఎస్, ప్రాక్టీసింగ్ లాంటి పేరు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కరువయ్యాయని వాటిపై దృష్టి సారించి తక్షణం జిల్లా విద్యాధికారి స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని, మరికొన్ని పాఠశాలలో కిటికీలకు జాలీలు వాటర్ సదుపాయం, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వాష్రూమ్స్, లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే దుర్మార్గమైన పరిస్థితులు హన్మకొండ మండల కేంద్రంలో కొన్నిచోట్ల నెలకొంది అన్నారు. వాటిపై జిల్లా విద్యాధికారి దృష్టిసారించి పరిష్కరించాలని, ఈ విద్యా సంవత్సరం పాఠశాల నిర్వహణ కోసం ప్రభుత్వం గ్రాండ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా విద్యార్థి, విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు బొజ్జు జ్యోతి పాల్గొన్నారు.



## పుట్టు చీర కార్యక్రమంలో డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి. ఏఐపీసిహెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్.



**అగ్నిధార న్యూస్ వనపర్తి :**-పెబ్బేరుమండలం పెంచకలపాడు గ్రామానికి చెందిన కేశన్న నాయిని రాజశేఖర్ ఆహ్వానం మేరకు తన కూతురి స్నేహ పుట్టు చీర కార్యక్రమానికి ఏఐపిసి హెల్త్ కేర్ హెడ్ డాక్టర్ జిల్లేడు ఆదిత్య రెడ్డి మంగళవారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, జనుంపల్లి మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, సుగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా చైర్మన్ దేవన్న యాదవ్, పాతపల్లి చంద్రశేఖర్ పి అనిల్ జక్కుల సురేష్ ఆజన్న ఆంజనేయులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట" కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాలను పంపిణి కార్యక్రమాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఘనంగా ప్రారంభించారు.

**ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ......**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం పరిశోధన స్థానం నుండి తయారు చేయబడిన వరి రకాలను ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామం లో ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి నాణ్యమైన విత్తనాలు అందజేయడం ద్వారా నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పంట దిగుబడిని సాధించి ఇతర రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడం వలన రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది అధిక దిగుబడులు పొందుటకు వీలుతోపాటు విత్తనాలపై చెల్లించేఅధికఖర్చునునివారించవచ్చనీఅదేవిధంగా రైతులు ముందస్తు వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం వలన అధిక దిగుబడులు పొందడమే పాటు పకృతి వైపరీత్యాలనుండి తట్టుకొని రైతు లబ్ధి పొందటానికి అవకాశం ఉంటుందని వివరించారు రైతులు రోహిణి కార్తిలో వరి నార్లు పోసుకోవడం ద్వారా నార్లు బలంగా పెరిగి చిడపీడలను తట్టుకొని ముందుగా పంట చేతికి వస్తుందని వివరించారు. నవంబర్లోని అనురాధ కార్తిలో నార్లు పోసుకోవడం ద్వారా రైతులు పకృతి వైపరీత్యాలనుండి కొడగండ్ల వాన నుండి తప్పించుకొని అధిక దిగబడులు పండుటకు అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు .పద్మ .రాజు .ప్రశాంతు .రవితేజ .స్వప్న సౌమ్య వివిధ గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ నియామకం



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** బిజెపి పర్యావరణ పరిరక్షణ కమిటీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా జంగా చక్రధర్ రెడ్డిని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఈ కమిటీ కృషి చేస్తుందని సంజీవరెడ్డి తెలిపారు. జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని పర్యావరణ సమతుల్యత కోసం పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటడం తో పాటు వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈనెల 5వ తేదీన పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు నెలల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. తన నియమకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు తలకొండపల్లి మండల కేంద్రంలో వంశీ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు తలకొండపల్లి మండల కేంద్రంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు ఏఐసిసి కార్యదర్శి డిలిమినేషన్ కమిటీ రాష్ట్ర చైర్మన్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో ఉదయం 10:30 గంటలకు బస్టాండ్ ఆవరణలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.కావున సింగల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రభాకర్ రెడ్డి కోరారు.

# మతోన్మాద విధానాలపై పోరాటం కొనసాగిస్తాం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను బిజెపి ప్రజలపై రుద్దుతూ మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం తీవ్రతరం చేసిందని దానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవన్లో ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందడమే కాకుండా ప్రజా సమస్యలను తీర్చకుండా దేశాన్ని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు దేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నడుపుతున్నాడు లేక అమెరికా అధ్యక్షుడు ట్రంపు పరిపాలిస్తున్నాడు అర్థం కావడం లేదని అన్నారు భారత్ పాకిస్తాన్ యుద్ధాన్ని నేనే ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్న ఆ మాటలను దేశ ప్రధాని ఖండించకపోవడం ఆక్షేపనీయమని అన్నారు పాకిస్తాన్ మతోన్మాద చర్యలను తుద ముట్టించేందుకు అన్ని పార్టీలు బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలిపిన ట్రంప్ ఆజ్ఞతో ముగించుకోవడం దుర్మార్గమని అన్నారు దేశంలో మెజార్టీ మతోన్మాదమైన మైనార్టీ మతోన్మాదమైన దేశ ప్రజలకు ముప్పని వాటిపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు దేశంలో ఉగ్రవాదుల చేతిలో మరణించిన కుటుంబాలను పరామర్శించే సమయం లేని నరేంద్ర మోడీ ఎలక్షన్లు జరిగే బీహార్ లో మాత్రం సుడిగాలి పర్యటనలు చేయడం దేశ ప్రజలపై తనకున్న ప్రేమ అర్థమవుతుందని అన్నారు నరేంద్ర మోడీ విధానాలను నిరంతరం ఎండగడతామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో, సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు కార్యదర్శివర్గ సభ్యులు బి ఆంజనేయులు, ఆర్ శ్రీనివాస్ సి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య పరశురాములు, బాలస్వామి, శ్రీనివాస్, ఈశ్వర్, అశోక్, రామయ్య, శివ, వర్మ, సైదులు, కాశన్న, బాల్ రెడ్డి, జగన్, లక్పతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు





## రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబా ఇంటి నిర్మాణానికి చేయూత

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలో చుక్కాపూర్ గ్రామపంచాయతీ కి చెందిన కొండ్రి జంగమ్మ భర్త రాములు , తౌటి ప్రశాంత్రా తండ్రి భీమయ్య, నిరుపేద కుటుంబానికి చెందిన వారి కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా వెంటనే స్పందించి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఫినిషింగ్ సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మాజీ తాజా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు మల్లేష్, మల్లారెడ్డి, లింగయ్య మల్లేష్ భిక్షమాచారి ,కరుణాకర్ రెడ్డి, లక్ష్మమ్మ, నరసింహ, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

### ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని చెరుకూరు బర్కత్ పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో, బిఆర్ఎస్ యువ నాయకులు ఉప్పల్ వెంకటేష్ అన్న సైన్యం సభ్యులు, మీసాల రాజు చిన్నయ్య, నరసింహ, గర్భిణీ స్త్రీలు గ్రామ పెద్దలు మహిళలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలు చల్లంగా ఉండాలి

### మార్కెట్ డైరెక్టర్ చెర్ల వెంకట్రాంరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గ్రామ రజకుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి అమ్మ వారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఉపసర్పంచ్ లు బి.నర్సింలు, ఎం. ఏ.అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఆరీఫ్, రజక సంఘం నాయకులు కల్వకోలు వెంకటయ్య, కల్వకోల్ తిరుపతయ్య, కల్వకోల్ బాలస్వామి, కల్వకోల్ శ్రీనివాసులు, కల్వకోల్ యాదగిరి, కల్వకోల్ మల్లేష్, కల్వకోల్ యాదగిరి, కల్వకోల్ మల్లేష్ కల్వకోలు వెంకటయ్య, కల్వకోల్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలం మైస్ గండి మైసమ్మ అమ్మవారి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ అద్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , మాజీ మంత్రి హరీష్ రావు ఆయు ఆరోగ్యలతో తెలంగాణ ప్రజలకు మరిన్ని సేవలు అందిచాలని అమ్మవారికి మొక్కడం జరిగింది. అని అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్ నాయక్ ,మాజీ వార్డ్ సభ్యులు కేశని మహేష్ ,కిషన్,శ్రీను,సాయి కుమార్ పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

### గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ అన్నారు. కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను స్థానిక ఎంపీడీవో వెంకటరాములుతో కలిసి పరిశీలించారు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు వస్తున్నాయని వారు చేపట్టవలసిన చర్యలను తెలుసుకున్నారు ప్రభుత్వం నిజమైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అందులో ఇలాంటి అవకతవకలకు పాల్పడిన అధికారులపై మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మండలంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని వాటి పురోగతిపై చర్చించారు వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మై డియర్ శేఖర్..
## నీలాంటి అభిమాని ఉండడం ఆనందకరం

మెగాస్టార్ చిరంజీకి సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వీరాభిమాని. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సినిమాల్లోకి వచ్చాడట. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవిని కలిసి.. ఆయన ఈ విషయాన్ని చెప్పారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. శేఖర్ కమ్ములపై ప్రశంసలు కురిపించారు. 'మై డియర్ శేఖర్, మీలాంటి ఒక అభిమాని ఉండటం నాకూ అంతే ఆనందకరం. మీ ప్రస్థానానికి స్ఫూర్తి నిచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ల జర్నీలో ఆ విధంగా నేనూ ఒక భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు, ఒక సోషల్ కామెంట్ ని జత చేసి ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిలిం మేకింగ్ లో మీ కంటూ ఒక ప్రత్యేక శైలిని క్రియేట్ చేసుకున్న మీరు ఇలాగే మరో 25 ఏళ్ళు, మరెన్నో జనరంజకమైన సినిమాలు 'వ్రాస్తూ', తీస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తున్నాను' అని చిరంజీవి ట్వీట్ చేశాడు. 'డాలర్ డ్రీమ్స్' సినిమాతో దర్శకుడిగా మారిన శేఖర్ కమ్ములు.. ఆనంద్ మూవీతో సూపర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. గోదావరి, లీడర్, ఫిదా, లవ్ స్టోరీ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి పాన్ ఇండియా మూవీ కుబేర ఈ నెల 20న రిలీజ్ కాబోతుంది. ధనుష్ హీరోగా నటించిన ఈ చిత్రంలో నాగార్జున, రష్మిక కీలక పాత్రలు పోషించారు.






## ఏంటి హరిహర వీరమల్లు మళ్లీ వాయిదా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందిన ప్రతిష్టాత్మక చిత్రం హరిహర వీరమల్లు. ఈ సినిమా ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడి ఎట్టకేలకి జూన్ 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. రిలీజ్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ తిరుపతిలోని ఎస్వీయూ తారకరామ క్రీడా మైదానంలో ఈ నెల 8న గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారని, దీనికోసం పవన్ కళ్యాణ్ 7వ తేదీన తిరుపతి చేరుకోనున్నారని వార్తలు వచ్చాయి. మూవీ ఈవెంట్‌కి రజనీకాంత్ గెస్ట్‌గా రానున్నట్టు కూడా ప్రచారం నడిచింది. కాని ఉన్నట్టుండి ఇప్పుడు ఈ సినిమా మళ్లీ వాయిదా పడినట్టు ప్రచారం నడుస్తుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున ఈ సినిమాను వాయిదా వేయాలని నిర్మాతలు అనుకుంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాస్తవ కథతో హరి హర వీరమల్లు సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఈ సినిమాకి సంబంధించి ఇరాన్, పలు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాలేదు కాబట్టి హడావిడిగా చివరి నిమిషంలో సినిమాని విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మూవీ రిలీజ్ మరో సారి వాయిదా వేయాలని అనుకుంటున్నారట. బయ్యర్స్ కూడా ఇంకా దొరకలేదనే టాక్ నడుస్తుంది. వర్క్ పూర్తి కాని నేపథ్యంలోనే మూవీ ట్రైలర్ కూడా ఇంకా విడుదల చేయలేదని అంటున్నారు. ఇన్నిసార్లు మూవీ వాయిదా పడడంతో అభిమానులు ఆశలు, ఉత్సాహంపై నీళ్లు జల్లినట్టు అయింది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే ఈ చారిత్రక యాక్షన్ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎ.ఎం. జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించారు. పురాణ బందిపోటు వీరుడి కథగా ఈ చిత్రాన్ని రూపొందిస్తుండగా, ఇందులో పవన్ సరసన నిధి అగర్వాల్ నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, నర్గీస్ ఫక్రి, నోరా ఫతేహి వంటి ప్రముఖ తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

## నభా నటేశ్ అందాల షో..




## చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయిగా అమర్ దీప్, సుప్రీత..



ఎమ్3 మీడియా పతాకంపై మహా మూవీస్ సౌజన్యంతో బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి, నటి సురేఖ వాణీ కూతురు సుప్రీతా నాయుడు హీరో హీరోయిన్ గా మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కుతుంది.. ఈ సినిమాకు "చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ ను పాత్రికేయుల సమక్షంలో విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్ర విశేషాలు తెలియజేస్తూ.. హీరోయిన్ సుప్రీతా నాయుడు మాట్లాడుతూ "సినిమా స్టార్టింగ్ టైం లో నాకు భయం వేసింది కానీ ఇప్పుడు కాన్ఫిడెంట్ వచ్చింది. మా డైరెక్టర్ కి థాంక్స్ మా హీరో అమరదీప్ కి థాంక్స్, షూటింగ్ టైం లో చాలా సపోర్ట్ చేశారు. మా నిర్మాత నన్ను తన ఇంటి అమ్మాయిలా చూసుకున్నారు. ఈరోజు టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసాము. విజువల్స్ చాలా బాగున్నాయి" అని తెలిపారు హీరో అమరదీప్ చౌదరి మాట్లాడుతూ "టైటిల్ చాలా బాగుంది, నా మొదటి సినిమా కి ఇంత మంచి టైటిల్ లో వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నా జర్నీ లో మహేంద్ర గారు లాంటి మంచి ప్రొడ్యూసర్ ని నేను ఎక్కడ చూడలేదు. సినిమా ని నమ్మితే ఎంత ఆయన ఖర్చు పెడతారు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక సినిమా ఎందుకు లేట్ అవుతుంది అని అడుగుతున్నారు, చక్కగా ప్లాన్ చేసుకుని మంచి సినిమా తో రావాలని అనుకున్నాను, అని కుదరడానికి ఇంత సమయం పట్టింది. "చౌదరి గారి అబ్బాయి తో నాయుడు గారి అమ్మాయి" మంచి సినిమా. మంచి ప్లానింగ్ తో ఈ సినిమా చేసాము. బాగా వచ్చింది. తెలుగు ప్రేక్షకులందరికీ నచ్చుతుంది" అని తెలిపారు. అలాగే నటి సురేఖ వాణి మాట్లాడుతూ "టైటిల్ చాలా బాగుంది. మంచి మంచి కామెంట్స్ వచ్చాయి. సినిమా చాలా బాగా రావాలి సూపర్ హిట్ కావాలి" అని కోరుకున్నారు.





## మంచు మనోజ్ వద్దన్నాడు..
## అదే కథతో రామ్ చరణ్ సూపర్ హిట్

సుమారు ఎనిమిదేళ్ల తర్వాత సిల్వర్ స్క్రీన్ పై కనిపించాడు రాక్ స్టార్ మంచు మనోజ్. విజయ్ కనకమేడల దర్శకత్వంలో అతను నటించిన తాజా చిత్రం భైరవం. మనోజ్ తో పాటు బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ఈ సినిమాలో హీరోలుగా కనిపించారు. మే 30న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళుతోంది. ఇందులో మంచు మనోజ్ పోషించిన గజపతి పాత్రకు కూడా ఆడియెన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. చాలా రోజుల తర్వాత మంచు మనోజ్ సిల్వర్ స్క్రీన్ పై కనిపించాడని, గజపతిగా మంచు వారబ్బాయి అదరగొట్టాడని, అతని స్క్రీన్ ప్రజెన్స్ సూపర్బ్ గా ఉందని ప్రశంసలు వస్తున్నాయి. భైరవంతో మంచు మనోజ్ సాలిడ్ కమ్ బ్యాక్ ఇచ్చాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కాగా భైరవం సినిమా ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు మనోజ్. ఈ సందర్భంగా తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఇదే క్రమంలో తన సినిమా కెరీర్ లో ఇప్పటివరకూ వదులుకున్న బ్లాక్ బస్టర్ సినిమాల గురించి వెల్లడించాడు. "రచ్చ సినిమా ముందుగా నా వద్దకు వచ్చింది. కానీ డేట్స్ సర్దుబాటు చేయలేక వద్దన్నాను. అయితే ఆ తర్వాత నా ఫ్రెండ్ రామ్ చరణ్ ఆ సినిమా చేసినందుకు చాలా హ్యాపీ. అది చాలా పెద్ద హిట్టయింది. అలానే 'ఆటోనగర్ సూర్య' సినిమా వదులుకున్నా. అది నాగచైతన్య దగ్గరకు వెళ్ళింది. 'అర్జున్ రెడ్డి' మూవీ కూడా ముందు నాకే వచ్చింది. 'పోటుగాడు' టైంలో కొన్ని రోజులు ట్రావెల్ కూడా చేసాం. కానీ కొన్ని కారణాల వల్ల వదులుకోవాల్సి వచ్చింది. మంచి దర్శకులతో వర్క్ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్నా. ఒకటి పోతే ఇంకొకటి వస్తుందని నేను నమ్ముతున్నా. త్వరలో అలాంటి ఆఫర్స్ ఏమైనా వస్తాయేమో చూడాలి' అని మంచు మనోజ్ చెప్పుకొచ్చారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com